ప్రజాశక్తి

ఆదివారం 13 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు







మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు


పెదకూరపాడులో పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

రాజ్యాంగ రక్షణకు పునరంకితం కావాలి

- న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

- ఐలు 12వ రాష్ట్ర మహాసభల్లో వక్తలు పిలుపు

ప్రజాశక్తి- గుంటూరు, గుంటూరు లీగల్

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణకు న్యాయవ్యాదులు పునరంకితం కావాలని పలువురు వక్తలు అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర 12వ మహాసభలు శనివారం స్థానిక రింగు రోడ్డులోని శుభం కన్వెన్‌లో ప్రారంభం అయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ ఐలు జెండా ఆవిష్కరించారు. అనంతరం రాజేంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో మంద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, ఎమ్మెల్సీ, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ కెఎస్ లక్ష్మణరావు, ఐలు జాతీయ ప్రధాన కార్యదర్శి పి.వి.సురేంద్రనాద్, బార్ కౌన్సిల్ చైర్మన్ గంటారామారావు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన ఐలు నాయకులు పాల్గొని ప్రసంగించారు. మహాసభలను ప్రారంభించిన కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మారిన పరిస్థితుల్లో రాజ్యాంగ పరిరక్షణ కృషిలో న్యాయవ్యవస్థ ఆశాకిరణంగా ఉందన్నారు. రాజ్యాంగ మౌలిక లక్షణాలు మార్చే విషయంలో కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు మౌలిక లక్షణాలు మార్చటానికి వీలు లేదని స్పష్టం చేసిందన్నారు. కానీ బిజెపి


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న నాయకులు

ప్రభుత్వం మౌలిక లక్షణాలను దెబ్బతీస్తుందన్నారు. సమాఖ్య విధానానికి తూట్లు పొడిచే విధంగా అనేక చట్టాలు చేసిందన్నారు. అలాగే నిరసన తెలిపే హక్కును కాలరాస్తుందన్నారు. మణిపూర్ హింసపై ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో న్యాయవ్యవస్థ స్పందించిన తీరు స్ఫూర్తి దాయకం అన్నారు. ఐలు జాతీయ ప్రధాన కార్యదర్శి పి.వి.సురేంద్రనాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాలకులు నియంతృత్వ పోకడలు అనుసరిస్తున్నారన్నారు. ప్రభుత్వం చట్టం చేసినా అది ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు న్యాయ సమీక్షలో వాటిని తొలగించటం అనేది సరైన పద్దతి అన్నారు.న్యాయవాదులంతా ప్రజస్వామ్య పరిరక్షులుగా ఉండాలన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తికే పరిమితం కాకుండా, సామాజిక సమస్యలపై ఐలు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజ్యాంగ రచనలో న్యాయవాదులు పాత్ర మెండుగా ఉందని, క్రమంగా తగ్గిపోయిందన్నారు. సామాజిక బాధ్యతల విషయంలో మన పూర్వీకుల పాత్రను నేటి తరం కొనసాగించాలని

2లో


భారీగా హాజరైన న్యాయవాదులు, ప్రతినిధులు

అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పిస్తాం

టిడిపి కార్యకర్తలకు లోకేష్ భరోసా

పల్నాడు జిల్లాలో ముగిసిన యువగళం

గుంటూరుజిల్లా శిరిపురంలోకి పాదయాత్ర ప్రవేశం

ప్రజాశక్తి-పెదకూరపాడు

తాము అధికారంలోకి రాగానే టిడిపి కార్యకర్తలు, ప్రజలపై పెట్టిన అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలో శనివారం లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగించారు. నారా లోకేష్ కు పెదకూరపాడు మండలంలో మహిళలు యువకులు పార్టీ నాయకులు కార్యకర్తలు నీరాజనం పలికారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ ఆధ్వర్యంలో గారపాడులో పాదయాత్ర మొదలైంది. అక్కడినుండి లగడపాడు, పెదకూరపాడు, లింగంగుంట్ల పొడపాడు గ్రామాల మీదగా మేడికొండూరు మండలం శిరిపురం చేరుకుంది. పలు చోట్ల లోకేష్ ను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. గారపాడు, పెదకూరపాడు గ్రామాల్లో రైతుల సమస్యలపై, పొడపాడు లో అక్రమ కేసులు పై, పెదకూరపాడు లో ముస్లింలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. గ్రామాలలో మహిళలు అడుగడుగునా హారతులు, వీర తిలకాలు దిద్దారు. పెదకూరపాడులో శనివారం ఎస్సీ వర్గీయులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పలువురు బాధితులు ఉపాధి దొరకటం లేదని, అక్రమ కేసులు బనాయి స్తున్నారని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తప్పుడు కేసులు వల్ల విద్యా, ఉద్యోగ


గుంటూరు జిల్లాలోకి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

అవకాశాలు కోల్పోతున్నామని పెదపాలెం గ్రామానికి చెందిన బాధితుడు లోకేష్ ముందు వాపోయారు. పార్టీ పేరు చెప్పి ఉద్యోగాలు ఊడబీకారని భాస్కర్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సిమెంట్ రోడ్లు వేశారు గాని సైడ్ కాలువలు నిర్మించలేదని లింగంగుంట్ల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అన్నారు. పాప తప్పిపోయి మూడు సంవత్సరాలైనా పోలీసులు, అధికారులు పట్టించుకోవడంలేదని పాటిబండ్ల గ్రామానికి చెందిన రమేషు, లోకేష్ ముందు కన్నీరు మున్నీరయ్యారు. కస్తల గ్రామానికి చెందిన పుల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ట్రాక్టరు, డిసిఎం ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఎటువంటి పనులు చేయకపోవడంలా ఉపాధి దొరకటం లేదని కిస్తీలు కూడా కట్టలేకపో తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ ప్లాన్ నిధులు లేకపోవడంతో గ్రామాల్లో రోడ్లు వేసే పరిస్థితి లేదని మణికుమార్ అన్నారు. ఇసుక రేట్లు విపరీతంగా పెరిగాయి. దీంతో ఉపాధి దొరకడం లేదని

2లో



పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న నాయకులు, ఉపాధ్యాయులు

2లో

ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి : ఎమ్మెల్సీ కెఎస్

వైద్య విద్యను సామాన్యులకు దూరం చేసే

5లో

108,107జీవోలను రద్దు చేయాలి

కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

ఎంటిఎంసి బాలోత్సవం ఆధ్వర్యంలో
నేడు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బైపాస్‌రోడ్డులోని అమరావతి ఐకాన్ అపార్టుమెంట్లో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. 300 మంది విద్యార్థులు ఇప్పటికే తమ పేర్లు నమోదు చేయించుకున్నారని చెప్పారు. సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందుకోసం అమరావతి ఐకాన్‌లో మూడు హాళ్లను సిద్ధం చేశారు. రెండు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు గంటలకు బహుమతి ప్రదానోత్సవం సభ జరుగుతుంది. ఈ సభకు బాలోత్సవం ప్రతినిధులతో పాటు ముఖ్యఅతిథులుగా రోటరీ క్లబ్ నుంచి పరుచూరి కిరణ్, ఓబుల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. అమరావతి ఐకాన్ అపార్టుమెంట్‌కు వచ్చే మార్గంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోటీల్లో పాల్గొనే వారికి నిర్వాహకులు డ్రాయింగ్ షీట్ మాత్రమే అందిస్తారు. మిగిలిన సామాగ్రిని చిత్రకారులే తెచ్చుకోవాలి.



రాపోర్ట్ షోరూమ్ ప్రారంభం

పాల్గొన్న క్రిస్టినా, చుక్కపల్లి, మట్టుపల్లి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోగల రాపోర్టు షోరూమ్ ని శనివారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హనీ క్రిస్టినా ప్రారంబించారు. పారిశ్రామిక వేత్త చుక్కపల్లి రమేష్, మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్, కత్తెర సురేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు.. మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్ మొదటిగా ప్రొడక్ట్ కొనుగోలు చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇలాంటి షోరూం అందుబాటులోకి రావడం ముదావాహం అన్నారు. కంపెనీ ఎండి బోడేపూడి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద షోరూమ్ అని మిగతా ఫుట్వేర్ షోరూమ్ కన్నా భిన్నమైన మోడల్స్‌తో అన్ని జాతీయ అంతర్జాతీయ బ్రాండెడ్ ఫుట్వేర్ లభిస్తాయని తెలిపారు. కంపెనీ డైరెక్టర్ బోడేపూడి తేజ ,స్థానిక కార్పొరేటర్ గోపి శ్రీనివాస్ జోనల్ మేనేజర్స్ ప్రభాకర్ రెడ్డి, రాంబాబు,దుర్గారావు బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డంకులను అధిగమించి అన్న క్యాంటీన్ నిర్వహణ

మాజీ మంత్రి ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలి:

అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా అన్న క్యాంటీన్లను విజయవంతంగా ఏడాది పాటు నిర్వహించి పేదలకు అండగా నిలిచామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో రెండు అన్న క్యాంటీన్లను ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక గెయిటీ థియేటర్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ అన్నదానానికి సహకరించిన దాతలను సత్కరించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను మూసివేసిందన్నారు. దాదాపు మూడేళ్ళ కాలం వేచి చూసినా, వాటిని తిరిగి ప్రారంభించలేదన్నారు. దీంతో టిడిపి ఆధ్వర్యంలోనే అన్న క్యాంటీన్లను తిరిగి నిర్వహించాలని సంకల్పించి, గెయిటీ థియేటర్ వద్ద, శివాజి చౌక్‌లో రెండు అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టడమే తప్పన్నట్లు అధికార పార్టీ అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసిందన్నారు. ఎన్ని అండ్డంకులెదురైనా అన్న క్యాంటీన్ల నిర్వహణలో వెనకడుగే లేదన్నారు. కార్యక్రమంలో టి.హరిప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, విఎస్సార్ కళాశాల కరస్పాండెంట్ ఎన్.సుధాకర్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :నగర భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) డొంక రోడ్డు జోన్ పరిధిలో నూతన ఆఫీసును సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ ప్రారంభించారు.జోన్ కమిటీ అధ్యక్షులు సీతయ్య అధ్యక్షతన జరిగిన సభలో నేతాజీ మాట్లాడుతూ నగరంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఇలాంటి ఆఫీసులు ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. నిరంతరం కార్మికులకు ఉండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ఆఫీసు కేంద్రంగా కృషి చేయాలని సూచించారు.సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉన్నప్పటికీ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించట్లేదన్నారు.కరోనా సమయంలోనూ ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదన్నారు. భవిష్యత్తులో సంక్షేమ బోర్డుని కాపాడుకోవడంలో భవన నిర్మాణ కార్మికులు అందరూ ఐక్యమై ప్రభుత్వాపై ఒత్తిడి చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.కే.ఖాశిం వలి, తూర్పు కమిటీ నాయకులు టి.శ్రీనివాసరావు, తూర్పు కమిటీ అధ్యక్షులు పి.దీవెనరావు, భాష తదితరులు



మాట్లాడుతున్న నేతాజి

ప్రసంగించారు. తొలుత సంజీవయ్య నగర స్కూల్ వద్ద సిఐటియు జెండాను నేతాజీ ఆవిష్కరించారు కార్యక్రమంలో ఎస్.కే.భాష, గాబ్రియేలు, రాఘవయ్య, రాజు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు పునరంకితం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత దేశ పరిస్థితులు గమనిస్తే భావ సారూప్యత కలిగిన సంఘాలన్నీ కలిసి ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ నుండి వచ్చిన న్యాయవాది డి.రాజగోపాల్ మాట్లాడుతూ అడ్వకేట్స్‌పై దాడులు పెరుగుతున్నాయన్నారు. న్యాయ వ్యవస్థలో పెడదోరణులపై పోరాడాలన్నారు. ఐలు తెలంగాణ కార్యదర్శి పార్థసారధి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర్య పోరాటం అవసరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐలు అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 38, 39 అమలు అయ్యి ఉంటే ఈ దేశంలో పేదరికి, బిచ్చగాళ్లు ఉండేవారు కాదన్నారు. ప్రభుత్వం ఈ ఆర్డికల్స్‌లు అమలు చేస్తుందా లేదా అన్న న్యాయవాదులు గమనించాలని కోరారు. లా కమిషన్ నివేదికను ప్రక్కన పెట్టి, ప్రజల మధ్య మత విభజన తెచ్చే విధంగా కేంద్రం యుసిసిని ప్రతిపాదించిందని, దీన్ని న్యాయవాదులంతా ఖండించాలని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యుడు ఎస్.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులు రక్షణ కల్పించాలని రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో రాష్ట్రంలో న్యాయవాదులను ఆదుకోవటానికి పెద్ద ఎత్తున నిధులు సేకరించి అండగా నిలిచిందన్నారు. పేదలకు ఆహారాన్ని అందించామన్నారు. కోవిడ్ సమయంలో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తుండటం, వైద్యం విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్నాఇబ్బందులపై హైకోర్టులో రిట్ ఫైల్ చేమన్నారు. తద్వారా పర్యవేక్షణ అధికారుల నియమించే విధంగా, నిర్ధేశిత ఫీజులు అమలు చేసేలా ఉత్తర్వులు రావటంలో ఐలు కీలక పాత్ర పోషించిందన్నారు. ఎపిపిల నియామకల్లో, జూనియర్ సివిల్ జడ్జి , జిల్లా జడ్జిల నియామకాల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందచేశామన్నారు. తొలుత ప్రజాగాయకుడు గద్దర్, సియాసిత్ ఎడిటర్ సయ్యద్ ఆలీఖాన్ మృతికి సంతాపం తెలిపారు. మహాసభల సందర్భంగా న్యాయ విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, అలాగే లాసెట్, తదితర పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమాన్ని ఐలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ బాబు, లీలాకృష్ణ, నగర కార్యదర్శి జి.శేషగిరి, నాయకులు జి.కిరణ్‌బాబు, యం.నరేంద్ర బాబు, ఆళ్ల ప్రశాంత్, జి.నరసింహారావు, విద్యార్థి విభాగం నాయకులు వెంకటేష్ నాయక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేంద్రనాథ్



మాట్లాడుతున్న బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు



మాట్లాడుతున్న నర్రా శ్రీనివాసరావు



మాట్లాడుతున్న సుంకర రాజేంద్ర ప్రసాద్



ప్రతినిధులుగా హాజరైన మహిళా న్యాయవాదులు

అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

భవన నిర్మాణ కార్మికుడు శామ్యూల్ అన్నారు.దళితుల్లో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉందన్నారు. చదువుకన్నా ఉద్యోగాలు రావడం లేదు.ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించాలి. పెదకూరపాడు కు చెందిన వర్మ అన్నారు.ఇందుకు లోకేష్ మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ. 40 వేల కోట్లతో ఎస్సీ సబ్ ప్లాన్ కోసం ఖర్చు చేశామన్నారు. దళిత వాడల్లో సిసి రోడ్లు వేశామని గుర్తుచేశారు. అంబేద్కర్ పేరుతో విదేశీ విద్య పథకం తీసుకొచ్చి దళిత యువత ఉన్నత విద్య చదువుకి సాయం అందించాం.కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించాం.2.70 లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించాం. ఇన్నోవాలు, జేసిబిలు, వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో, ఎస్సీ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం.ప్రతి గ్రామంలో కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు.ఫీజు రీయింబర్సుమెంట్ నిధులు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల తల్లిదండ్రులు టెన్షన్ పడుతున్నారని అన్నారు. జగన్ ఫీజులు ఇవ్వకపోవడం వలన యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. పీజీ కి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఒన్ టైం సెటిల్మెంట్ చేసి సర్టిఫికేట్లు ఇప్పిస్తామన్నారు. అవినీతి అక్రమాలకుపాల్పడుతున్న ఎమ్మెల్యే శంకరరావుకు సిగ్గుంటే రాజీనామాచేయాలన్నారు. అమ్మ లాంటి అమరావతి ని చంపేస్తుంటే చప్పట్లు కొట్టాడన్నారు. టిడిపి హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.1500 ఉంటే జగన్ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.5000 వేలు చేశారు ఇప్పుడు ఆ డబ్బు ఎవరు తింటున్నారన్నారని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడమే కాకుండా పని కూడా కల్పిస్తామన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభిస్తామన్నారు. జగన్ అక్రమంగా పెట్టిన కేసులు అన్ని తొలగిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ దళితులకు టిడిపి హయాంలో అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు అమలు చేసామన్నారు.అమరావతి రాజధాని అయితే ఇక్కడ ఎస్సీలు బాగుపడతారు అని అనేక కలలు కన్నాను అని తెలిపారు.ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ ఇప్పుడు దళితులకు నరకం చూపిస్తున్నారన్నారు.దళితులకు టిడిపి హయాంలో ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలు అన్ని రద్దు చేశాడన్నారు. సబ్ ప్లాన్ నిధులు జగన్ పక్క దారి పట్టించాడన్నారు. ఎస్సీ కాలనీలను అభివద్ధి చేసామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, ధూళిపాళ్ళ నరేంద్ర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శిరిపురం వద్ద ఘనస్వాగతం

మేడికొండూరు మండలం శిరిపురంలోకి పాదయాత్ర ప్రవేశించగానే లోకేష్‌కు టిడిపిజిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, టిడిపి జిల్లా నాయకులు కోవెలమూడి రవీంద్ర, దాసరి రాజా మాస్టారు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తదితరులు స్వాగతం పలికారు.





లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న కోవెలమూడి



ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రాయపాటి శ్రీనివాస్ తదితరులు

మాదల శకుంతల భాస్కర్ నర్సింగ్ కాలేజిలో

17వ ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు తారక రామా నగర్, శ్రీనివాస నగర్ కాలనీలోని మాదల శకుంతల భాస్కర్ నర్సింగ్ కాలేజిలో శనివారం 17వ ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొని ఫ్లోరెన్స్ నైటింగేల్ ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం విద్యార్థులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు, కాలేజి వైస్ చైర్మన్ మాదల రత్నగిరిబాబు, కాలేజి జాయింట్ సెక్రెటరీ మాదల చైతన్య, ప్రిన్సిపాల్ బిందు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు రండి : ఎమ్మెల్యే శంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై నారా లోకేష్ చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఖండించారు. లోకేష్ కు దమ్ముంటే అభివద్ధిపై చర్చలకు రావాలని ఆయన సవాల్ చేశారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అభివద్ధిపై నారా లోకేష్, టిడిపి నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు.ఉన్నాయని పెదకూర పాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలవని నారా లోకేష్, టికెట్ వస్తుందో రాదో తెలియదన్నారు. కొమ్మలపాటి శ్రీధర్ నోటి వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. టిడిపి హయంలో చెప్పుకోదగ్గరీతిలో ఒక్క ప్రాజెక్టునుకూడా తేలేకపోయారని అన్నారు. ఇసుక లారీలతో రహదారులన్నీ ఛిన్నాభిన్నం చేయడం వల్లే ప్రజల్లో శ్రీధర్‌పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దెబ్బతిన్న రోడ్లన్నింటిని రూ.50 కోట్లతో గత నాలుగేళ్లలో అభివృద్ధి చేశానని అన్నారు. టిడిపి హయంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులుపడ్డారని 4 ఏళ్లలో తాను చేసిన అభివృద్ధి చేసి ఎంతో మంది టిడిపి నాయకులు తనను శబాష్ అంటున్నారనిఅన్నారు. అభివృద్ధి పథకాలపై పెదకూరపాడు తాను విడుదల చేసిన సెల్ఫీ వీడియోల సమాధానం ఇచ్చే ధైర్యం కూడా చేయలేదన్నారు. తాను ఇప్పటికే కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి పనులు మొదలుపెడితే.. లోకేష్ మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిడ్జి నిర్మిస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. పెరికపాడు తండాలో అటవీభూమి 400 ఎకరాలలో తానుప్లాట్స్ వేసి



అమ్ముతున్నట్టు లోకేష్ చేసిన ఆరోపణ సత్యదూరం అన్నారు. ఈ భూమి ఎక్కడ ఉందో చూపితే తాను పేదలకు పంచి ఇచ్చేందుకుసిద్ధమని ప్రకటించారు. నోటికి వచ్చినట్టు మాట్లాడి వెళ్లిపోతే జనం నవ్వుతారన్న ఆలోచన కూడా టిడిపి నేతలకు లేకుండా పోయిందన్నారు. జగనన్న పాలనలో పేదలకు మంచి జరుగుతుందంటే ఓర్వలేక చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ విధ్వంసం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకే ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నానని మండిపడ్డారు. ప్రశాంతంగా ప్రగతి వైపు దృష్టి సారిస్తూ ముందడుగు వేస్తున్న పెదకూరపాడులో నీచరాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. లోకేష్‌కు మతిభ్రమించి తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇసుక వల్ల ప్రభుత్వానికి రూ.750కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. టిడిపి హయంలో ప్రభుత్వానికి రూపాయి రాలేదని ఉచితం పేరుతో మొత్తం టిడిపినాయకులే దోచుకున్నారని అన్నారు. ఇసుక విక్రయాల ద్వారా కొమ్మాలపాటి శ్రీధర్ నుంచి లోకేష్ రూ.50కోట్లు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.



శిశుసంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

ఆరోగ్య విభాగం డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శోభన గుప్తా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో నవ జాత శిశుసంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని కేంద్ర శిశు ఆరోగ్య విభాగం డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శోభన గుప్తా అన్నారు. శనివారం ఆసుపత్రి లోని నవ జాత శిశువుల చికిత్స వార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభన గుప్తా మీడియా తో మాట్లాడుతూ శిశువులకు వైద్య సేవలు అందించే విషయం లో వైద్యులు అంకిత భావం తో పని చేస్తున్నారని చెప్పారు. రాబోయే రోజులలో నవ జాత శిశువుల మరణాలను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం. అందుకు అవసరమైన నిధుల కేటాయింపు, ఈ ఆసుపత్రి కి 40 పడకలను అందుబాటులో తీసుకుని వచ్చేవిధంగా కషి చేస్తున్నాం. ఈ ఆసుపత్రి లో నవ జాత శిశువుల సంరక్షణ యూనిట్లు బాగా పని చేస్తున్నాయని ఆమె చెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ వార్డులలో పలు మార్పులు తీసుకుని వస్తున్నట్లు చెప్పారు. యం సి హెచ్ పూర్తి అయితే మాత శిశు సంరక్షణ ఎంతో అద్భుతం గా ఉంటుందని ఆయన చెప్పారు. పిడియాట్రిక్ హెచ్ ఒ డి డాక్టర్ పద్మాలత, నావజాత శిశుసంరక్షణ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి రమేష్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి ఎస్ ఎస్ ప్రసాద్, ఎస్ యన్ సి యు జె డి డాక్టర్ కె అర్జున రావు, సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ విజయ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ తనూజ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన రొంపిచర్ల మండలం లోని సంతగుడిపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో సంతగుడిపాడు గ్రామానికి చెందిన నామాల కోటిరెడ్డి (55) గ్రామంలో హైవే రోడ్డు పక్కన గల మేజర్ కాలువ వద్ద బడ్డీ కొట్టు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి బడ్డీ కొట్టు వచ్చే విద్యుత్ తీగలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వర్షం కురిసిన అనంతరం నామాల కోటిరెడ్డి చెల్లాచెదురుగా పడిన విద్యుత్ తీగలను తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి సమయం కావటం వలన అక్కడ ఎవరూ లేకపోవటంతో మృతదేహం అక్కడే పడి ఉంది. శనివారం ఉదయం కొట్టు దగ్గరకు వచ్చిన వారు కోటిరెడ్డి మతదేహం చూసి గ్రామస్తులకు సమాచారం తెలియజేశారు. విషయం తెలుసుకున్న మతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. మతదేహం పై పడి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ జి.అంకారావు, ఎస్.ఐ సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి సంఘటన జరిగిన తీరును అక్కడ ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సిహెచ్ సురేష్ తెలిపారు.

మెరుగైన చికిత్సతో రోగికి ఉపశమనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రక్తపు వాంతులతో బాధపడుతున్న రోగికి ఎండోస్కోపి అల్ట్రాసౌండ్ ద్వారా గ్లూ, కాయిల్ వేసి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు ప్రాణాలు కాపాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం కమ్మవారి పాలెం కు చెందిన గుట్ట సతీష్ (46) రక్తపు వాంతులతో ఈ నెల నాలుగో తేదీన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఒ పి కి వచ్చారు. రోగికి వివిధ పరీక్షలు చేసి వార్డుకు తరలించారు. ఈ విభాగం అధిపతి డాక్టర్ కవిత, సహాయ ఆచార్యులు డాక్టర్ నాగూర్ బాషా పరీక్షలు చేశారు. ఎండోస్కోపీ చేసి లివర్ సిర్రోసిస్ వల్ల ఫండల్ వారీస్ నుంచి బ్లీడింగ్ అవుతుందని వైద్యులు గుర్తించారు. అందుకు ఈయూస్ గైడడ్ కాయిల్, గ్లూ వేయాలని కూడా నిర్ధారించారు. ఈ నెల తొమ్మిదో తేదీన శస్త్ర చికిత్స చేసి విజయవంతం చేసినట్లు ఆయన చెప్పారు. రోగి ఆరోగ్య వంతంగా ఉండటం తో ఈ నెల 11 న డిశ్చార్జి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ చికిత్స కు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ రామకష్ణ, పీజీ వైద్యులు అనిల్ కుమార్, మత్తు వైద్యులు డాక్టర్ స్వర్ణ లత, డాక్టర్ పోలయ్య, డాక్టర్ విష్ణు మహేష్ లు సహకరించారు. ఈ చికిత్స ను విజయవంతం చేసిన డాక్టర్ కవిత, డాక్టర్ నాగూర్ బాషా బందాన్ని ఆయన అభినందించారు.

రెండు చోట్ల చోరీ

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లిలో శుక్రవారం రాత్రి రెండు చోట్ల దొంగలు పడ్డారు. బోసు బొమ్మ సెంటర్‌లోని రామాలయంలో దొంగలు గుడి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. హుండీని ఎత్తుకెళ్లారు. నెహ్రు బొమ్మ సెంటర్‌లోని వంశీ ఫ్యాన్సీ స్టేషనరీ జిరాక్స్ షాపులో దొంగలు పడి రూ.20 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు. దొంగతనం జరిగిన ఈ రెండు ప్రాంతాలను తాడేపల్లి పోలీసులు పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురపాలక సంఘ కార్యాలయము-సత్తెనపల్లి

ఆర్.ఓ.సి.నెం.113/2021/ఎ1 తేది.10-08-2023

షాపు రూముల బహిరంగ వేలము ప్రకటన

సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో గల

(1) ఎన్.టి.ఆర్. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెంబర్లు 6, 7, 9, 23, 26, 30 మరియు 32

(2)శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కాంప్లెక్స్ నందలి షాపులు 1, 2, 3, 4, 5, 6, 11, 12 మరియు 14

(3)శ్రీ వై.వి.రెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులు 1, 2, 3, 5, 7, 8, 12, 14, 15, 16, 17 మరియు 18

(4)శ్రీమతి గంటా సరస్వతి అండ్ రోశయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.2. నిర్ణయించిన నెలసరి అద్దె పై బహిరంగ వేలమును తేది.19-08-2023న శనివారం ఉదయం 11-00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచయు వేళలలో రెవిన్యూ విభాగము నందు అడిగి తెలుసుకొనవచ్చును.

సం॥కొలిమి షమ్మి,
కమీషనరు,
సత్తెనపల్లి పురపాలక సంఘం.

ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్‌కు 'గురు పురస్కార్' అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గురు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామనాథం అనిల్ కుమార్ పేర్కొన్నారు. పురస్కారాలకు ఇప్పటికే 1200 మంది ఉపాధ్యాయ, అధ్యాపకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గుంటూరు నగరం నుండి గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన అపుస్మ, అప్స, ఇండియన్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ఐ ఎస్ ఎం ఏ) సంస్థల నుండి 120 మంది అధ్యాపక, ఉపాధ్యాయులను ఎంపిక చేస్తామని తెలియజేశారు. ఈనెల 25వ తేదీలోపు ఆయా పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాల ద్వారా ఉత్తమ గురువులను 83413 23345 నెంబర్ కు దరఖాస్తులు పంపించాలని చెప్పారు.సెప్టెంబర్ 3వ తేదీన 400 మందికి 'గురు పురస్కారాల అవార్డులను స్థానిక అమరావతి రోడ్డులోని కెనడి నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్య నారాయణ తదితరుల చేతులమీదుగా అందజేస్తామని చెప్పారు.

విద్యుత్ లైన్లు మార్పు చేయాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇళ్ల మధ్య నుంచి వెళ్తున్న ఉండవల్లిలో 11కెవి విద్యుత్ తీగలను వెంటనే మార్పు చేయాలని విద్యుత్ ఎస్ఇని స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆదేశించారు. హైటెన్షన్ వైర్లు ఇళ్ల మధ్య నుంచి వెళ్లడం వల్ల అయ్యప్పస్వామి గుడి నుంచి గుంటూరు కెనాల్ వరకు సుమారు 2.5 కిలోమీటర్లు వెళ్లడంతో ఇళ్లు నిర్మించుకోవాలన్నా, నివాసం ఉండాలన్నా ఇబ్బందిగా ఉందని స్థానికులు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ నెల 21వ తేదీ నాటిని విద్యుత్ లైన్లు మార్చాలని ఆదేశించారు. ఉండవల్లిలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

ఉండవల్లి లిఫ్టు ఇరిగేషన్ పరిశీలన

ఉండవల్లిలోని ఎత్తిపోతల పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎత్తిపోతల పథకాన్ని రైతులు స్వతంత్రంగా నడుపుకోలేని విధంగా ఉందని వివరించారు. దీనిపై స్పందించిన ఆయన స్కీమ్‌ను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సంబంధిత అధికారులకు అర్జీ అందజేయాలని సూచించారు. ప్రస్తుతం సీజన్ మొదలైన పరిస్థితుల్లో ఈ సంవత్సరం వరకు రైతులే స్కీమ్‌ను నడుపుకోవాలని కోరారు. ఎత్తిపోతల పథకం మీద అసెంబ్లీలో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తానని హామీనిచ్చారు.



జడ్జి రాజగోపాలరావును సన్మానిస్తున్న ఆయుర్వేద వైద్యులు

ఆయుర్వేదంతో మంచి ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా న్యాయమూర్తి రాజగోపాలరావు శనివారం గోరంట్లలోని వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ఎంతో పురాతనమైనదని, అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పంచకర్మ వైద్యం ద్వారా ప్రజలు మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వందికిపైగా పడకలతో గుంటూరులో ఆయుర్వేదిక్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించటం గర్వకారణం అన్నారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ జె.ధనలక్ష్మి, డాక్టర్ జి.సాయిగౌతమి, డాక్టర్ మౌనిక, డాక్టర్ పి.భానుకస్యప్, డాక్టర్ వి.సుష్మిత, డాక్టర్ సిహెచ్.హరికృష్ణ, మేనేజర్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు పూర్తి న్యాయం చేయండి

- దొడ్లేరు చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకులో తనఖా బంగారం గోల్‌మాల్ వ్యవహారం
- ఖాతాదారులకు భరోసా కల్పించండి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రవిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న జి.రవిబాబు

ప్రజాశక్తి-క్రోసూరు

దొడ్లేరు చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకు ఖాతాదారుల బంగారం గోల్‌మాల్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి, ఖాతాదారులకు భరోసా కల్పించి, పూర్తి న్యాయం చేయా లని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. రవిబాబు అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం బ్యాంకు వద్ద ఉన్న ఖాతాదారులతో, తనిఖీ కోసం వచ్చిన బ్యాంక్ అధికారులతో చర్చించినట్లు చెప్పారు. బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ గా ఉన్న నాగార్జున పథకం ప్రకారం ప్రతి గ్రామానికి కొంతమంది బినామీలను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా లావాదేవీలు నడిచేలా చేశారని చెప్పారు. ఖాతాదారుల బంగారాన్ని తాకట్టు పెట్టిన సందర్భం లేదా రెన్యువల్ చేసిన సందర్భంలో ఎక్కువ మందికి అసలు రశీదులు ఇవ్వకపోవడం, ఒకవేళ రశీదులు ఇచ్చినప్పటికీ తనఖా పెట్టుకున్న వస్తువుల వివరాలు రాసి ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఖాతాదారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. రశీదు ఇవ్వాలని ఖాతాదారులు అడిగితే రేపు,మాపు ఇస్తామని దాటవేస్తారని చెప్పారని అన్నారు. నాలుగైదు వస్తువులు తనఖాపెట్టగా అందులో రెండు,మూడు వస్తువులు మాత్రమే ఉన్నాయని ఆయా ఖాతాదారులు చెప్పారని అన్నారు. తనఖా పెట్టిన తమ వస్తువులు కనపడకుండా పోయిన ఖాతాదారులు కన్నీరు పెడుతున్నారని, కష్టపడి సంపాదించుకున్న బంగారం కనపడకుండా పోయిందని, తమకు న్యాయం జరుగుతుందో లేదో అని ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. అప్రైజర్ నాగార్జున పై భరోసాతో మేనేజర్, సిబ్బంది వదిలి వేయడంతో, తాకట్టు పెట్టిన బంగారంలో కొంత భాగాన్ని తాను తయారు చేసుకున్న కొంతమంది బినామీల పేర్లపై మళ్లీ ఇదే బ్యాంకులో తనఖా పెట్టినట్లు ప్రాథమిక విచారణలో నిరాధరణకు వచ్చిందని విచారణ కోసం వచ్చిన బ్యాంక్ అధికారులు చెప్పారని అన్నారు. ఖాతాదారులు తమ బంగారం ఉందో లేదో చూసుకునేందుకు వచ్చే నెల రెండు ,మూడు తేదీల వరకు స్లిప్పులు ఇస్తున్నారని, అప్పటివరకు తమ బంగారం ఉందో లేదో అనే సమాచారం తెలియక ఖాతాదారులు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. బ్యాంకు ఉన్నతస్థాయి అధి కారులు ఖాతాదారుల తోటి సమావేశాలు నిర్వహించి వారికి భరోసా కల్పించాలని కోరారు. ప్రతి ఖాతాదారుడికి ఒక గ్రాము కూడా నష్టం జరగకుండా పూర్తి న్యాయం చేయాలని లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి టి. హనుమంతరావు పాల్గొన్నారు.

భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు వలన కొత్త అంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని పోటీ పరీక్షలు, పాఠ్యాంశ పరీక్షలలో మానసిక దృఢత్వంతో సులువుగా మార్కులు సాధించడం సాధ్యమవు తుందని భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు సరికొండ రామకృష్ణంరాజు అన్నారు.మండల కేంద్రం రొంపిచర్ల భగత్ సింగ్ భవన్ లో భగత్ సింగ్ భవన్ నిర్వ హణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 8, 9 ,10 తరగతుల విద్యార్థులకు "రాజ్యాంగ విలువలు నేటి పరిస్థితులు అనే అంశంపై మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు.భారత రాజ్యాంగ విలువలపై భావి భారత పౌరులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో పాటు 76 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. వ్యాస రచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీ య బహుమతుల కింద రూ.2,000, రూ.1 ,000, రూ.500, పోటీలో పాల్గొన్న అందరు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతిగా రూ 200 స్వాతంత్ర్య దినోత్సవం రోజున భగత్ సింగ్ భవన్ నిర్వ హణ కమిటీ సభ్యులు, విద్యార్థుల పాఠశాలకు వెళ్లి తోటి విద్యార్థుల సమక్షంలో అందజేయ నున్నట్లు చెప్పారు. వ్యాస రచన పోటీల్లో గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థిని జి.రామతులసి ప్రథమ స్థానం సాధించగా, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని సి హెచ్ భార్గవి ద్వితీయ స్థానం, అదే పాఠశాల పదోతగతి విద్యార్థి ఎం.భార్గవ్ తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శేషంరాజు ,వెంకట సుబ్బరాజు, శివరావు ,మస్తాన్ వలి పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణ యువత శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లోకల్ టూ గ్లోబల్ అనే అంతర్జాతీయ కార్యక్రమం ద్వారా, టి డి హెచ్ అనే జర్మనీ అంతర్జాతీయ స్వచ్ఛంద సం స్థతో, ఆర్ ఎల్ హెచ్ పి మైసూర్ వారి తోడ్పాటుతో స్వచ్ఛంద సేవా సంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ వారి సహకారంతో యువతే ముఖ్యఅతిథులుగా యువజన దినోత్సవ బ్యానర్, కరపత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం యువత మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ నిషేధం, నీటిని జాగ్రత్తగా వాడటం మొదలైన కార్యక్రమాలు చేయడం అలవర్చుకోవాలంటూ ప్లే కార్డ్స్ చేతబూని,కరపత్రికలను పంచుతూ పెద్ద ఎత్తున పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వ్యాపారస్తుల వద్దకు వెళ్లి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించాలని , రైతుల వద్దకు వెళ్లి సేంద్రీయ ఎరువులనే వాడాలని వారికి అవగాహన కల్పించారు. అలాగే శ్రీకృష్ణవేణి డిగ్రీ కళాశాల యువతకు వ్యాసరచన పోటీలు, సామూహిక గ్రూపు చర్చలు, ఉపన్యాసాలు మొదలగు కార్యక్రమాలను యువత ద్వారా సంస్థ నిర్వహించింది. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ యోగి చేతుల మీదుగా అందజేశారు. తదనంతరం కళాశాల ప్రాంగణంలో యువతే మొక్కలు నాటారు. అనంతరం సంస్థ వారు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న షెడ్యూల్ తెగల కాలనీలు అయిన చీకటీగలపాలెం,అరుంధతి కాలనీ, హనుమాన్ నగర్, డ్రైవర్స్ కాలనీ, మసీదుమాన్యం, కాలనీలోని యువతతో విభిన్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగి,కళాశాల అధ్యాపకులు, సంస్థ సిబ్బంది విద్యారావ్, ఆశా, సంధ్య, షాహీదా, కొండలు పాల్గొన్నారు.



విక్రమ్ సారాబాయ్‌కి నివాళి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

శాస్త్ర వేత్తలు ఒకప్పుడు విద్యార్థులేనని విద్యార్థి జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు కఠోర శ్రమ చేస్తే సాధించలేనిది ఏది లేదని దీనికి నిదర్శనమే శాస్త్రవేత్త డాక్టర్ విక్రమ్ సారాభాయ్ అని కృష్ణవేణి డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. డిగ్రీ కళాశాలలో శనివారం భారతదేశ భౌతిక శాస్త్రవేత్త అంతరిక్ష పరిశోధన వ్యవస్థకు ఆద్యుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహెూన్నత వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ విక్రమ్ సారాభాయ్ ఇస్రో చైర్మన్ గా, భారత అంతరిక్ష విభాగం అధిపతిగా, నాసా అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర తెలుసుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతులు బి.సుమలత, ఎం. మల్లిఖార్జున శర్మ, జి.ప్రభు దాస్, డాక్టర్ యోగేశ్వరరావు, కె.వినయ్,ఎస్.రవితేజ, ఎస్ రజిని తదితరులు పాల్గొన్నారు.

కాలువ చివరి భూములకు సాగునీటి కోసం వినతి

- నారా లోకేష్ ను కలిసిన గారపాడు, పెదకూరపాడు గ్రామస్తులు
- తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన ముస్లింలు



ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని గారపాడు, పెద కూరపాడు గ్రామంలోని రైతులు, సాగర్ ఆయకట్టు చివరి పొలాలకు నీరు ఇవ్వాలని ఆ గ్రామస్తులు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి శనివారం వినతి పత్రం అందించారు. చివరి భూములకు నీరందే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. మురుగునీరు పారేందుకు సైడు కాల్వలు నిర్మించాలని కోరారు. గ్రామంలో భూమి లభ్యత ఉంది.మీ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు, మహిళలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరందించాలన్నదే టీడీపీ లక్ష్మన్నారు. రైతులకు మేలు చేకూర్చడంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఐదేళ్లలో టిడిపి పాలనలో సాగు నీటి ప్రాజెక్టులకు రూ.68,194 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం రూ.22 వేల కోట్లు ఖర్చు చేసింది. సాగర్ ఆయకట్టు చివరి పొలాలకు నీరందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పెదకూర పాడు లోని ముస్లింల తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.





24న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని పిడుగురాళ్ల పట్టణంలోని బంగ్లా సెంటర్ వద్ద మున్సిపల్ వర్కర్ల ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర శనివారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లు అవుతున్న పారిశుధ్య కార్మికులకు తాను వస్తే పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, ఇది మాట తప్పడం మడమ తిప్పడం కాదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, స్థానికంగా కొబ్బరి నూనె,బెల్లము,చెప్పులు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం విజయవాడ కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే సీతారామయ్య అధ్యక్ష వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ అట్టర్ ఫ్లాప్

వంద అడుగుల రోడ్డులోనే వాహనాలు వెళ్ళలేని పరిస్థితి
నిర్మాణ సామగ్రి రోడ్డుపైనే.. - అధికారుల పర్యవేక్షణ శూన్యం
- ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశాల జాడే లేదు


నెహ్రూ రోడ్డుపై మేట వేసిన ఇసుక

ప్రజాశక్తి-తెనాలి:
పట్టణాన్ని ఎంతో కాలంగా పీడిస్తున్న ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమౌతోంది. వాహనాల పార్కింగ్ రోడ్డుపైనే. ఇంటి నిర్మాణాలకు సంబందించిన సామగ్రి రోడ్డు మీదే. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జాడేలేదు. దీంతో పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పెద్ద రోడ్లు సైతం ఇరుకు సందులుగా మారిపోతున్నాయి. వంద అడుగుల రోడ్డులోనూ వాహనాలు సజావుగా వెళ్ళలేని పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యల వివరాలిలా ఉన్నాయి. తెనాలి పట్టణం నిత్యం రద్దీగా ఉంటుంది. సమీపంలోని దాదాపు ఏడెనిమిది మండల గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉన్న తెనాలికి నిత్యం జనం తాకిడి ఉంటుంది. వివిధ రకాల వ్యాపారాలు, విద్యాసంస్థలు కూడా అధికం. దీంతో ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యక్తి గత పనుల నిమిత్తం నిత్యం పట్టణానికి వచ్చి పోయే వారి సంఖ్య దాదాపుగా 40 వేలు ఉంటుంది. దీనికి తోడు పట్టణ జనాభా దాదాపు రెండు లక్షలు. పెరుగుతున్న జనాభాకు, వాహనాల ఇనియోగానికి అనుకూలంగా రోడ్ల విస్తరణ మాత్రం జరగలేదు. అక్కడక్కడా కొన్ని రోడ్ల విస్తరణకు నోచుకున్నా వివిధ రకాల వ్యాపార కూడళ్ళు రోడ్డు మార్జిన్లను ఆక్రమించాయి. ఫలితంగా 100 అడుగుల రోడ్డు కూడా కుంచించుకుపోయింది. ఉదాహరణకు వహాబ్ రోడ్డు పట్టణంలో ప్రవేశించేందుకు ప్రధాన మార్గం. ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా మెకానిక్ షెడ్లు, బిర్యాని సెంటర్లు, ఇంకా ఇతర వ్యాపారాలు. వాటి ముందు రోడ్డుకు ఇరువైపులా ఎడాపెడా వాహనాలు నిలిపేస్తున్నారు. ఈ రోడ్డును గతంలో ఇరువైపులా పది అడుగుల చొప్పన విస్తరింపచేశారు. మొత్తంగా దాదాపు 120 అడుడుల వెడల్పు ఉన్న రోద్దులోనూ వాహన చోదకులు సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. అలాగే శివాజి చౌక్ నుంచి సత్యనారాయణ పార్కు వరకూ ఉన్న కొత్తపేట మెయిన్ రోడ్డు పరిస్థితి మరీ దారుణం. ఫైర్ స్టేషన్, రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ, తహాశీల్దార్ కార్యాలయం, ఒన్‌టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లు, ఎస్ఈబి కార్యాలయం, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, మండల పరిషత్ కార్యాలయాలు, హెడ్ పోస్టాఫీస్‌కు అనుసంధానంగా ఉన్న రోడ్డు ఎప్పుడూ బిజీగా ఉంటుంది. శివాజి చౌక్ నుంచి చూస్తే రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు, ఇంకా మరికొన్ని షాపులు ఉన్నాయి. ఇక్కడ వాహనాల నిలుపదలలో క్రమం లేదు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ఉంచటంతో వంద అడుగుల రోడ్డైనై రెండు ఆటోలు ఎదురుపడితే ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి. ఇదిలా ఉంటే గాంధీచౌక్ నుంచి బస్టాండ్‌కు వచ్చే నెహ్రూ రోడ్డులో రోడ్డుపైనే ఇసుక మేట వేశారు. ఈ ప్రాంతంలో ప్రైవేటు వైద్యశాలలు కూడా ఉన్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినా పట్టించుకునే పరిస్థితి లేదు. పోలీస్ ఉన్నతాధికారులు కొత్తగా ఎవరు వచ్చినా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంటూ మార్కెట్ కూడలిలో హడావుడి చేయటం మినహా మిగిలిన ప్రాంతాలను పట్టించుకునే పరిస్థితి లేదు. ఫలితంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు.




శివాజిచౌక్ నుంచి కొత్తపేట రోడ్డులో నిలిచిపోయిన ట్రాఫిక్

ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జాడేది?

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధ్యయనం చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఓసారి ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహిస్తారు. సబ్ డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే సమావేశంలో పోలీసు, రవాణాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతనిధులతో పాటు వివిధ ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సమస్యలపై చర్చించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటారు. అయితే దాదాపు ఏడాది కాలంగా సమావేశం నిర్వహించిన జాడేలేదు. ఇక పర్యవేక్షణ అధికారుల తీరు కూడా అందుకు తగిన విధంగానే ఉంది.

సమావేశం పెట్టాలని కోరినా పట్టించుకోలేదు

-బొమ్మదేవర వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త



ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించి దాదాపు సంవత్సరం దాటింది. వాస్తవానికి ప్రతి మూడు నెలలకు సమావేశం నిర్వహించాలి. కాని అధికారలు పట్టించుకోవటం లేదు. సమావేశం నిర్వహించాలని కోరుతూ సబ్ కలెక్టర్‌కు రాతపూర్వకంగా అభ్యర్థించాం కూడా. ఇప్పటికి రెండు నెలలైనా ఎలాంటి స్పందన లేదు. పట్టణంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ సమస్యే. అధికారులే పట్టించుకోకపోతే పరిస్థితిలో మార్పు ఎలా సాధ్యం?

వైద్య విద్యను సామాన్యులకు దూరం చేసే

108,107జీవోలను రద్దు చేయాలి

ప్రభుత్వ కళాశాలలో మెడికల్ సీట్లను అమ్ముకోవద్దు - కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఆంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-మంగళగిరి
ప్రభుత్వ కళాశాలలో మెడికల్ సీట్లను అమ్ముకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నంబర్ 107, 108 లను వెంటనే రద్దు చేయాలని, లేకుంటే వైద్య విద్య సామాన్యులకు అందుబాటులో ఉండదని పలువురు వక్తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 107, 108 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మంగళగిరి కెవిపిఎస్ కార్యాలయంలో కెవిపిఎస్, ప్రజా ఆరోగ్య వేదిక, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై కమలాకర్ అధ్యక్షత వహించారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఐదు మెడికల్ కాలేజీలను మంజూరు చేసిందని అన్నారు. వాటిల్లో 750 మెడికల్ సీట్లను ప్రభుత్వ కళాశాల ద్వారా మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 107,108 లను విడుదల చేసి పేదలకు వైద్య విద్యను దూరం చేసిందని విమర్శించారు. బి కేటగిరిలో రూ.65 లక్షలు, సి కేటగిరిలో కోటి రూపాయలు పెట్టి వైద్య విద్యను కొనుక్కోవలసిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండి చేశారని అన్నారు. సాధారణ రైతు, మధ్యతరగతి, సామాన్యులకు మెడికల్ విద్యను దూరం చేయడం జరిగింది అన్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదని విమర్శించారు. న్యాయ పోరాటం చేస్తూనే, దళిత, బిసి, ఎస్సీ ఎస్టీ సంఘాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ వైద్య విద్యను ఇక కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రిజర్వేషన్ తరగతుల ప్రజలకు కూడా తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు. మెరిట్ విద్యార్థులు కూడా నష్టం జరుగుతుందని అన్నారు. డబ్బు పెట్టి కొనుక్కోగలవారికి వైద్య విద్య అందుతుందని అన్నారు. దీనివలన వైద్య విద్య కూడా సక్రమంగా అభ్యసించలేరని, డబ్బులతో కొనుక్కున్నవారు వారి ఇష్టానుసారం చేస్తారని అన్నారు. చిన్న చిన్న దేశాల్లో కూడా వైద్య రంగానికి అక్కడ పాలకులు చౌకగా వైద్య విద్యను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వైద్య విద్యా విధానం ఈ విధంగా కొనసాగితే ప్రజా ఆరోగ్య వ్యవస్థ నిర్వీర్యం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలపై ప్రజా ఉద్యమం జరగాలని అన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న విధానం వలన ఉన్నత విద్య పేదలకు అందకుండా దూరం చేస్తుందని అన్నారు. ఈ విధానాలకు రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు పలుకుతున్నాయని విమర్శించారు. రాజకీయ పార్టీలు కూడా స్పందించాలని కోరారు. కెవిపిఎస్ నాయకులు ఎం రవి మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేసే జీవోలను రద్దు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ బీజేపీ మనువాద సిద్ధాంతాన్ని అమలు జరిపే కార్యక్రమంలో భాగంగా ఈ జీవోలను తీసుకు వచ్చిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కె రామారావు మాట్లాడుతూ పేద వర్గాలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అందుకు అవసరమైన కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఉద్యమాన్ని ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ, సిఐటియు నాయకులు జేవి రాఘవులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పీ మున్నా, కే రవితేజ, దళిత సంఘాల నాయకులు జి గోవిందరాజు, కే జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అవిష్కరిస్తున్న రమేష్ బాబు తదితరులు

25న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్
పెదనందిపాడులో లావువారి వీధిలో నిర్మిస్తున్న తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ కరపత్రాలను శనివారం ఉదయం విజ్ఞాన కేంద్రం లో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం నిర్మాణ కమిటీ కన్వీనర్ దొప్పలపూడి రమేష్‌బాబు మాట్లాడుతూ తేళ్ళ నారాయణ పేరుతో నిర్మించిన విజ్ఞాన కేంద్రం బహుముఖ కార్యక్రమాలకు నిలయంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ, అల్లికలు నేర్పించడం జరుగుతుందన్నారు. విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంఈ నెల 25 వ తేదీ ఉదయం 10 గం.లకు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అభిమానులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ బి.వి.రాఘవులు, విజ్ఞాన్ విధ్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ లావు రత్తయ్య, రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల కన్వీనర్ పిన్నమనేని మురళీకష్ణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రష్టీ పాశం రామారావు, లావు వెంకటేశ్వర్లు కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ గౌరవాధ్యక్షులు ముద్దన రాఘవయ్య, సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రా బాలకృష్ణ, తదితరులు పాల్గొంటారని తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ లో విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కుర్రా హరిబాబు, ఫణిదపు భువనేశ్వరి, జంపని రామారావు, గారపాటి రమేష్, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, దేవరకొండ శ్రీనివాసరావు ఎస్.టి.యు. జిల్లా నాయకులు గేరా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి గళం వినిపిద్దాం

ప్రజాశక్తి - తుళ్లూరు
చంద్రబాబు తోనే రాజధాని అమరావతికి పూర్వ వైభవం వస్తుందని టిడిపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.లోకేష్ యువగళంలో అమరావతి గళంను వినిపించాలని రైతులు, మహిళల నుద్దేశించి అన్నారు. శనివారం తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో శ్రావణ్ కుమార్,రైతు జెఏసి నాయకులు మాట్లాడారు. కాటా అప్పారావు మాట్లాడుతూ, ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు రావెలలో లోకేష్ అమరావతి రైతులతో మాట్లాడుతారని, అందుకు సంసిద్దులు కావాలని కోరారు.రైతులు ఆకుపచ్చ కండువాలతో రావాలని సూచించారు.

తెనాలి పేరును చారిత్రాత్మకం చేసిన ఘటన క్విట్ ఇండియా ఉద్యమం : ఆలపాటి



ప్రజాశక్తి-తెనాలి:
స్వాతంత్ర్య పోరాటంలో తెనాలి పేరును చారిత్రాత్మకం చేసిన ఘటన క్విట్ ఇండియా ఉద్య మమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక రణరంగచౌక్‌లోని అమరవీరుల స్థూపాలకు ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోధ్యమంలో గాంధీ పిలుపు నందుకుని క్విట్ ఇండియా ఉధ్యమంలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం ఏగుడురు అమరులయ్యారన్నారు. అమరులను స్మరించుకునేందుకు అప్పటి మున్సి పల్ చైర్‌పర్సన్ ఆలపాటి వెంకట్రామయ్య సారథ్యంలో అమర వీరులకు స్థూపాలు ఏర్పాటు చేసి, దానికి రణరంగ చౌక్‌గా నామకరణం చేశారన్నారు. అమరుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో పేదలకు భోజనాన్ని సమకూర్చారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు జుజ్జవరపు న్యూటన్, పినపాటి రవి కుమార్, టిడిపి నాయకులు టి.హరిప్రసాద్, ఎ.జయలక్ష్మి, వి.సాంబిరెడ్డి, ఈదర వెంకటపూర్ణచంద్, పి.రమ్య, కె.రమాదేవి పాల్గొన్నారు.

ఓటరు సర్వే వేగవంతం చేయాలి

బిఎల్‌ఒలను ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఇంటింటికీ జరుగుతున్న ఓటరు సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి, వీలైనంత త్వరగా ఆన్ లైన్ లో సర్వే వివరాలను నమోదు చేయాలని నరసరావుపేట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి బిఎల్‌ఒలను ఆదేశించారు. శనివారం రొంపిచర్ల మండలంలోని పరగటిచర్ల,నల్లగార్లపాడు గ్రామాల్లో జరుగుతున్న ఓటరు సర్వేను రొంపిచర్ల ఎమ్మార్వో అంకారావుతో కలసి ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆయా గ్రామాల్లోని ఓటర్ల సర్వే కార్యక్రమంలో కొత్తగా నమోదైన ఓట్ల వివరాలు,చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలు, ఓటర్ల వివరాలలో మార్పులు,చేర్పులకు సంబంధించి ఇప్పటి వరకు అందిన దరఖాస్తు వివరాలను బిఎల్‌ఒల ద్వారా తెలుసుకున్నారు. నమోదును వేగవంతం చేయాలని విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రొంపిచర్ల మండలంలోని కొన్ని గ్రామాల్లో ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ ఓట్లు నమోదయ్యాయని పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ గత బుధవారం పల్నాడు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నేతల సమావేశంలో కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో ఫిర్యాదు మేరకు ఆర్డీఓ విచారణ చేపట్టారు. ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ ఓట్లు నమోదైతే పంచాయి అధికారులతో కలసి బిఎల్‌ఒలు ఆయా ఇళ్ళకు వెళ్ళి విచారణ చేపట్టి ప్రత్యేక ఇంటి నెంబర్లను కేటాయించాలని తెలిపారు. ఓటర్ల సర్వే విషయమై బిఎల్‌ఓలకు ఓటర్లు సహకరించాలని కోరారు. అనంతరం రొంపిచర్ల ఎమ్మార్వో, మాచవరం, విప్పర్ల, రెడ్డిపాలెం, సంతగుడిపాడు, రొంపిచర్ల, తుంగపాడు,అన్నవరం గ్రామాల్లో ఇంటింటికీ ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బిఎల్‌ఒలకు పలు సూచనలు చేశారు. సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల విఆర్వోలు,విఆర్ఎలు పాల్గొన్నారు.



సర్వేలో ఆర్డీఓ, ఎమ్మార్వో తదితరులు

14 న 'నవోదయం' రద్దు

ప్రజాశక్తి - పల్నాడు

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో ప్రతి నెల 14 వ తేదిన జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల మేలు కోసం జరిగే నవోదయం ఆగస్టు 15 వేడుకల సందర్భంగా రద్దు చేస్తునట్లు కలెక్టర్ కార్యాలయం ప్రకటించింది. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఇతర అధికారులు ఆగస్టు 15 వేడుకల్లో పాల్గొంటున్న దష్టి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. 14న నరసరావుపేట కలెక్టర్ కార్యా లయానికి రావద్దని, ఆగస్టు 15 వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.



'పిన్నెల్లి సోదరులకు రుణపడి ఉంటా'

ప్రజాశక్తి-మాచర్ల

తనను మాచర్ల మున్సిపల్ చైర్మన్‌గా నియమించిన మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి వైసిపి బాపట్ల,పల్నాడు,ప్రకాశం జిల్లాల యువజన నాయకుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి రుణపడి ఉంటానని పురపాలక సంఘ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘం ఏర్పడి 40 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా దళితులకు చైర్మన్ పదవి ఇవ్వ లేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో మాచర్ల పురపాలక సంఘ చైర్మన్‌గా వైసీపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం ఆ పదవి ఇచ్చి మాట నిల బెట్టు కున్నారన్నారు. తాము కూడా అదే విధంగా పార్టీకి కట్టుబడి ఉంటామని, ఆయనకు అండదండలు అందించి ఆయన వెంటే నడుస్తామని చెప్పారు. తన ప్రమాణ స్వీకారానికి వచ్చిన కౌన్సిలర్లకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు మంద సంతోష్ రావు, వేల్పుల విజయ మేరీ గురవయ్య, కలివెల జ్యోతి కిషోర్, గెల్లెపోగు జగన్ మోహన్ రావు, దళిత నాయకులు కలివెల రాజు, కొమ్ము వెంకటేశ్వర్లు, గెల్లెపోగు సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వినుకొండ

ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ వేడుకలు వినుకొండ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు అర్జున్, పులిపాటి శశి కుమార్ల ఆధ్వర్యంలో యువత వినుకొండ పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మరియబాబు, దయాకర్, వంశీ, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

ఏఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మంగళగిరి సిపిఐ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జెండాను ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సిన్ని సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వై శివ గోపి, ఎల్ బాల నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే శంకరరావుపై జీవీ ఆంజనేయులు విమర్శలు'

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులుఅన్నారు. నరసరావుపేట లోని టిడిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు చెప్పే మాటలకు నియోజకవర్గంలో ఆయన చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు.పెదకూరపాడులో లోకేష్ పాదయాత్రకి ప్రజలు బ్రమ్మరథం పట్టారని దీంతో టిడిపి పై లోకేష్ పై ఎమ్మెల్యే నంబూరి అక్కసు వెళ్లగక్కారన్నారు.నియోజకవర్గ అభివృద్ధి ముమ్మాటికీ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అన్నారు.వచ్చే ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేయడం తథ్యమన్నారు.ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు నోరు తెరిస్తే చాలు అన్ని అబద్ధాలేనని ఎమ్మెల్యే అనుచరుల కనుసన్నల్లోనే ఇసుక మాఫియా జరుగుతోందని ఆరోపించారు. జగనన్న కాలనీల పేరుతో ఇళ్ళ స్థలాల పేరుతో వేల ఎకరాలు దోపిడీ జరిగిందని ఇసుకలో వేల కోట్ల దోచుకున్నారని ఆరోపించారు.

వినుకొండ ఎన్నికల్లో బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థి పోటీ

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా కళా ప్రాంగణంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అసెంబ్లీ కన్వీనర్ వేల్పుల రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేరెళ్ల రాజు పాల్గొని మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా పని చేస్తున్న బొల్లాపల్లి మండలం, రావులాపురం గ్రామానికి చెందిన పత్రి వెంకటయ్య ను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గ పార్టీ నాయకులు ఎన్నుకొని ప్రకటించడం సంతోషకరమని అన్నారు.



బహుజనుల చైతన్యం కోసం పోరాడే నిస్వార్థపరుడని, అసెంబ్లీకి పంపే దిశగా పని చేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సమన్వయ కర్త సంగం శ్రీకాంత్ రెడ్డి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాశపోగు ఏసోబు,జిల్లా మీడియా కో ఆర్డినేటర్, పట్టణ ఉపాధ్యక్షుడు కంభంపాటి నాగవంశీ, బివిఎఫ్ అసెంబ్లీ కన్వీనర్ గద్దల అవినాష్, అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ నంబుల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళను కాపాడిన ఎఎస్ఐ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకోవటానికి వెళ్తున్న మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి చేర్చిన ఏఎస్ఐ శ్రీనివాస రావు సమయస్పూర్తిని శనివారం పలువురు గ్రామస్తులు అభినందించారు. శుక్రవారం అర్ధరాత్రి గస్తీ తిరుగుతున్న ఎఎస్ ఐ శ్రీనివాసరావు బందానికి ఒక మహిళమెయిన్ రోడ్డు మీద ఆందోళనతో వెళుతూ కనబడింది. పోలీస్ జీప్ లో ఉన్న ఏఎస్ఐ శ్రీనివాసరావు ఆమెను ఆపి వివరాలు తెలుసుకొని ఆత్మహత్య చేసుకోవటానికి వెళ్తున్నట్టు గుర్తించి ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి తీసుకెళ్లి చుట్టుపక్కల వాళ్ళకి జాగ్రత్తలు చెప్పి ఆ మహిళకు న్యాయం చేస్తామని చెప్పారు వివరాల్లోకి వెళితే చిన్నందిపాడుకు చెందిన గరికపాటి శివరంజని భర్త వెంకట నరసింహారావు గత కొంత కాలంగా పెదనందిపాడు లో ఉంటున్నారు. వారికి 15 ఏళ్ల కుమార్తె భవ్య శ్రీ, 9 సంవత్సరాల కొడుకు రోహిత్ సాయి ఉన్నారు. తన భర్త దుర వ్యసనాలకు బానిసై కోట్ల రూపాయలు అప్పులు చేసి తమను పట్టించుకోకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది తాను ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్తున్నట్లు మహిళ పేర్కొన్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎఎస్ ఐ శ్రీనివాసరావు వివరాలు సేకరించి, ఆమె భర్తకు ఫోన్ చేయగా అతను గుంటూరులో ఉన్నట్టు తెలుసుకున్నారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదే శించినట్లు ఎఎస్ఐ తెలిపారు.

కళ్లకలకపై జాగ్రత్త అవసరం

వైద్యాధికారి డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ

ప్రజాశక్తి-తెనాలి



కళ్ళ కలక పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ లక్ష్మి సుధ చెప్పారు. కళ్ళ కలక అంటే ఏమిటి, అది ఎలా వస్తుంది, దాని నివారణ చర్యలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె శనివారం వివరించారు. కన్ను గుడ్డు చుట్టూ ఉండే తెల్లటిపొర, కంటిరెప్పల వెనుక ఉండే పొరను కంజెంక్టైవ అంటారని, కళ్ళుతెరచి ఉండడంతో దుమ్ము, ధూళి, వేడి, చలి వంటి వాతావరణాల వలన ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుందని, అదే కళ్లకలకగా చెప్పారు. మన కంట్లో రెప్పల లోపల తెల్ల గుడ్డు మీద పారదర్శక పొర(కంజంటైవా)ఏర్పరచుకుని ఉంటుందని, ఇది కంటికి రక్షణ కవచంగా కాపాడుతుందన్నారు. కన్నీరు, జిగురుద్రవం ఉత్పత్తి అయ్యేలా చేసి కన్నుతడిగా ఉండడానికి తోడ్పడుతుందన్నారు. చూపుబాగుండడానికి తడి చాలా కీలకమని, ఎందుకంటే నల్లగుడ్డు(కార్నియా) పొడిబారితే చూపు పోతుందన్నారు. బ్యాక్టీరియా, వైరస్ ఎలర్జీల వంటివేవైనా కళ్ళ కలకకు కారణం కావచ్చునని, ప్రస్తుతం ఎక్కువగా కనిపిస్తున్న కళ్లకలకకు కారణం ఎడినోవైరస్ కారణమన్నారు. పాఠశాలలు, కళాశాలలు గుంపుగా ఉండే ప్రదేశాలలో దీని వ్యాప్తిఎక్కువగా ఉంటుందని, ఒక్కోసారి రసాయనాల వల్ల కూడా కళ్లకి రావచ్చునన్నారు. శుభ్రమైన నీటితో కళ్లను కడగడం వల్ల అది తగ్గిపోతుందన్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే వ్యక్తి ముక్కులో లేదా సైనస్ లో ఉండే వైరస్ బ్యాక్టీరియా ఇతరుల కళ్లలోకి చేరడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చేప్రమాదం ఉందన్నారు..మధుమేహం ఉన్నవారు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారు కళ్ల కలక వస్తే కాస్త ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ తెలిపారు.కళ్ళ కలక ఒకరి నుండి మరొకరికి తేలికగా త్వరగా వ్యాపిస్తుందని, కుటుంబంలో ఒకరికి వస్తే అందరికీ అంటుకోవచ్చునన్నారు. కాబట్టి కళ్ల కలక వచ్చిన వారు విడిగా ఉండడం చాలా ముఖ్యమన్నారు..చేతులను తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, కళ్ళ కలకకు కారణమయ్యే వైరస్, బ్యాక్టీరియా ఆయా ఉపరితలాల మీద ఎక్కువసేపు జీవించి ఉంటుందని, వాటిని తాకిన చేతులతో కళ్ళను రుద్దుకుంటే వెంటనే అంటుకుంటుందన్నారు. తమ దుప్పటి, తువ్వాలు వంటివి విడిగా పెట్టుకోవాలని, ,ఇతరులు వాడుకునే వాటితో కలవనీయకూడదన్నారు.

కిషోర్ వ్యాఖ్యలపై టిడిపి ఖండన

ప్రజాశక్తి-మాచర్ల

మున్సిపల్ మాజీ చైర్మన్ కిషోర్ తన స్థాయికి మించి మాట్లాడటం మంచిది కాదని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం మాచర్ల మున్సిపల్ నూతన చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు జూలకంటి బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావులపై కిషోర్ చేసిన వ్యాఖ్యలకు టిడిపి నాయకులు కౌంటర్ ఇచ్చారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూలకంటి నాగిరెడ్డి కుటుంబం చరిత్ర ఏంటో పెద్దలను అడిగి కిషోర్ తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రజల శ్రేయస్సు కోసం తమకున్న ఆస్తిని మొత్తం ఖర్చుపెట్టిన కుటుంబం జూలకంటి కుటుంబం అని అన్నారు. తన చరిత్ర ఏంటో, తన భవిష్యత్తు ఏంటో కిషోర్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి ల అండతో రెచ్చిపోవద్దని, భవిష్యత్తులో కిషోర్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పిన్నెల్లి సోదరులు వారి రాజకీయ లబ్ధి కోసం కిషోర్ ను బలిపశువును చేస్తున్నారన్న విషయాన్ని కిషోర్ గ్రహించాలని సూచించారు. సమావేశంలో టిడిపి మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, నల్లబోయిన బాలశౌరి, మంజుల పెద్ద అంజి, మంజుల చిన్నోడు, మాచర్ల వాసు, వజ్ర నాయక్ బండారు కృష్ణవేణి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హై లెవెల్ ఛానల్‌కు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయండి

- తూటికాడ తొలగించండి
- ఇంజన్ సాయంతో సాగునీరు
- వరి రైతుల పరిస్థితి దయనీయం
- పెదకాకాని మండల రైతులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని వరి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పది రోజుల క్రితం అధిక వర్షాలతో విత్తనం ఎదపెట్టుకోవడానికి ఇబ్బంది పడితే, వర్షాలు ఆగిన 10 రోజులకు సాగునీటి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది మండలంలోని నంబూరు గ్రామ రైతుల వరి పొలాలకు ముఖ్య ఆధారమైన హై లెవెల్ ఛానల్ సుమారు 24 వేల ఎకరాలకు నీరు అందిస్తుంది. ఈ ఛానల్ కు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయలేదు. తూటికాడ తొలగించని కారణంగా నీటి పారుదల జరిగే పరిస్థితి లేదు. గతవారం క్రితం పొలాల్లో నీరు బయటకు పంపకుంటే విత్తనం మొలవని పరిస్థితి. ఇప్పుడేమో నీరు లేక మొలక ఎండిపోతుండటంతో ఇంజన్ సహాయంతో పొలాలకు నీరు అందించే పరిస్థితి. చివరి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఆ దాఖలాలు కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో వ్యవసాయం లాభసాటిగా లేదని, వ్యవసాయంపై మక్కువ తగ్గుతున్న పరిస్థితుల్లో నీటి కొరత కారణంగా ఇంజన్ సహాయంతో ఒక్కసారి ఒక ఎకరాన్ని తడపాలంటే రూ.2,000 అదనంగా పెట్టుబడి పెరుగుతోంది. ఇంజన్ల సహాయంతో కేవలం 10 శాతం పొలాలకు నీరు అందించగలరు మిగిలిన 90 శాతం కాలువల ద్వారా నీటిని పెట్టుకునే పరిస్థితి. ఇంకా రెండు రోజుల్లో కాలువలకు నీరు పూర్తి స్థాయిలో విడుదల చేయకుంటే కొన్ని వేల ఎకరాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. తక్షణమే ప్రభుత్వ అధికారులు పరిస్థితిని పరివేక్షించి మండలంలోని అన్ని గ్రామాల్లో పొలాలకు సాగునీరు అందించాల్సిందిగా అన్నదాతలు వేడు కుంటున్నారు.



సరైన సమయానికి నీరు లేకపోతే ఎండిపోతుంది



సొంత పొలం లేనప్పటికీ 40 సంవత్సరాల నుండి 5 ఎకరాలు కౌలుకు సాగు చేసూ కుటుం బాన్ని పోషిస్తున్నానని ఉయ్యూరు శివారెడ్డి అన్నారు. ప్రతి ఏటా పెట్టుబడులు పెరుగు తూనే ఉన్నాయి. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా విత్తనం ఎదపెట్టుకోవ డానికి ఆలస్యమైంది. ఎద పెట్టి ఏడు రోజులు గడిచింది. ఇప్పుడేమో నీరు పొలానికి సరైన సమయానికి అందించకుంటే ఎండి పోతుంది. రైతుల్ని 'అన్నదాత' 'రైతే రాజు' అని అంటున్నారే తప్ప యథార్థంలో మా పరిస్థితి దయనీయంగా ఉంది. వర్షం కోసం ఎదురుచూడడం తప్ప చేసేదేమీలేదు.

అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు కష్టాలు



పొలాలు ఎండిపోయే పరిస్థితి నెల కొందని రైతు జొన్నల మురళీ కృష్ణారెడ్డి చెప్పారు. వర్షాలు పడిన సమయంలో ప్రకాశం బ్యారేజ్ నీటినిలువ సామర్థ్యం 12 అడు గులు ఉండాల్సింది. వర్షాలు పడి పది రోజులు గడిచిన ప్రస్తుతం 9 అడుగులు మాత్రమే ఉంది. అధికారుల నిర్లక్ష్యంతో ఉండాల్సిన నీటి నిల్వ కన్నా నీటిని కిందకి వదిలిన కారణంగా పొలాలు ఎండిపోయే పరిస్థితి పులిచింతల, పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్ కి నీటి రాక ఆలస్యం ఎందుకు జరుగుతుంది. ఇంజన్ సాయంతో పొలా లను తడుపు కోవాలంటే ఖర్చు తడిసి మోపెడవుతుంది. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు.

పెట్టుబడులు పెరిగిపోయాయి



పేరు అన్నపురెడ్డి శివారెడ్డి రైతు. నాకున్న 20 ఎకరాల పొలాన్ని ఇంజన్ ద్వారా పొలాలను తడపాలంటే సుమారు 40 వేలు ఖర్చు అవుతుంది హై లెవెల్ ఛానల్ లో తూటి కాడను తూతూ మంత్రంగా కలుపు మందు పిచికారి చేయడం వల్ల సగం తూటికాడ పచ్చిగా ఉండడంతో నీటి పారుదల జరగడం లేదు. వ్యవసాయంనే నమ్ముకుని బ్రతుకుతున్న మాకు ఇలాంటి పరిస్థితులలో పెట్టుబడులు పెరిగి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాము.

పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయండి



నేను, నా కుమారుడు నాగేశ్వరరావు ఇద్దరం కలిసి గత 20 ఏళ్లుగా పది ఎకరాలు కౌలు చేసుకుంటూ కుటుం బాన్ని పోషించు కుంటున్నామని నంబూరు ఏబు చెప్పారు. ప్రతి ఏటా కౌలు ధర, పెట్టుబడి పెరుగు తున్నాయి కానీ, ఆదాయం మాత్రం తగ్గుతోంది. సాగునీటి సమస్య కారణంగా పెట్టుబడి అధికమవుతోంది. వ్యవ సాయం తప్పించి వేరే వృత్తి చేసుకోలేం. మా పరిస్థితుల గురించి ఆరా తీసే అధికారులే లేరు. హై లెవెల్ ఛానల్ ను శుభ్రం చేసి, పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయాల్సిందిగా కోరుకుంటున్నాను.

14న పారిశుద్ధ్య కార్మికుల సామూహిక రాయబారం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుద్ధ్య కార్మికులకు 2021, 2022 సంవత్సరాలలో పెండింగ్ ఉన్న 18 నెలల పిఎఫ్ ను వారి ఖాతాలలో జమ చేయాలని కోరుతూ ఈ నెల 14వ తేదీన విజయవాడ సి ఆర్ డిఎ అధికారుల వద్దకు 'కార్మికుల సామూహిక రాయబారం' నిర్వహించనున్నట్లుగా రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, కార్యదర్శి కుంభా గోపిరాజు శనివారం తుళ్లూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని 29 గ్రామాల నుండి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనాలని కోరారు.



సిఐ ఆనందరావుకు సన్మానం

ప్రజాశక్తి - తుళ్లూరు

నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న సిఐ ఆనందరావు అభినందనీయులని వైసిపి నాయకులు ప్రశంసించారు. ఆనందరావు తుళ్లూరు సిఐ గా బాధ్యతలు చేపట్టి శనివారంతో ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయనను కలిసి అభినందించారు. కేక్ తినిపించి శాలువాతో సత్కరించారు. ప్రాధాన్యత కలిగిన రాజధాని ప్రాంతంలో సిఐగా తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్నానని, పోలీస్ స్టేషన్ కు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజలలో కలిగిస్తున్నామన్నామని ఈ సందర్భంగా సిఐ చెప్పారు. సిఐ ని సత్కరించిన వారిలో వైసిపి నాయకులు ఆలోకం సురేష్, నేలపాటి నాగేంద్రరావు, ఆరేపల్లి జోజి, పొన్నూరి నాగేశ్వరరావు, కె ప్రభుదాస్ ఉన్నారు.



మాట్లాడుతున్న అదనపు డిజిపి డాక్టర్ శంఖ బ్రతా బాగ్చి

విఐటిలో యాంటీ ర్యాగింగ్ దినోత్సవం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎ పి ర్యాగింగ్ నిషేధ చట్టం1997 ప్రకారం విద్యా సంస్థలలో లోపలా, వెలుపలా ర్యాగింగ్ నిషేధించబడిందని, ర్యాగింగ్ కు పాల్పడితే కళాశాల నుంచి సస్పెన్షన్ , తొలగింపునకు గురవుతారని లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి డాక్టర్ శంఖ బ్రతా బాగ్చి అన్నారు. రాజధాని అమరావతిలోని విఐటి విశ్వ విద్యాలయంలో శనివారం యాంటీ ర్యాగింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన యాంటీ ర్యాగింగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉన్నత విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు యూజిసి నోటిఫై చేసిన నిబంధనలను ప్రెజెంటేషన్‌లో వివరించారు. ప్రతి విద్యా సంస్థ సంస్థ అధిపతి నేతృత్వంలో ర్యాగింగ్ నిరోధక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో సివిల్, పోలీస్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధులు, స్థానిక మీడియా, ప్రభుత్వే తర సంస్థలను భాగస్వామ్యులను చేయాలని, ఫ్యాకల్టీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు (ఫ్రెషర్స్, సీనియర్లు) ప్రతినిధు లుగా ఉండాలని చెప్పారు. సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ కన్నె గంటి రమేష్ బాబు, విఐటి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, విఐటి -ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడారు. విద్యార్థుల చేత యాంటీ ర్యాగింగ్‌పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా, అసిస్టెంట్ డైరెక్టర్, మెంటార్ డాక్టర్ రాఖీ, స్టూడెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్లు మానస్ కుమార్ పాల్, డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు.

యువగళం బస ప్రాంగణ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి/మంగళగిరిరూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంలో ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం మంగళగిరి నియోజక వర్గంలోకి అడుగు పెట్టనున్నారు. మంగళగిరి మండలం నిడమర్రు నుండి మంగళగిరి పట్టణం మీదుగా యర్రబాలెం డాన్‌బాస్కో స్కూల్ పక్కనే రాత్రికి బస చేయనున్నారు. 16న 'హలో లోకేష్' కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం బస ప్రాంగణ ఏర్పాట్లను నియోజకవర్గ ఇన్‌ఛార్జి నందం అబద్దయ్య, పార్టీ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణలు పరిశీలించారు.



బస ప్రాంగణ పర్యవేక్షకులు ఎ.ఉమా మహేశ్వరరావు, జె.కిరణ్ చంద్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్య క్రమంలో నాయకులు డి.రాజు, వి. పెద్ద లక్ష్మయ్య, కె.అంకమ్మరావు, జి.ధనుంజయరావు, జి.దుర్గా రావు, జి.రంగారావు, పి.మహేష్, ఆర్.కిరణ్ పాల్గొన్నారు.




'నా భూమి నా దేశం'లో పాల్గొన్న జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య, ఎంపిపి మన్నవ స్వప్న రాజేష్

అనారోగ్య బాధితులకు వైసిపి ఆర్థికసాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలో అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డేశ్వరం ఏసు, ఎస్ కే మౌలాలి, గుంపిన శివ నాగేశ్వరి, గుడిసె దానమ్మ అనే నలుగురు బాధితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 40 వేల రూపాయలను శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు బాధితులకు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్నా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు వైసిపి గ్రామ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు తెలిపారు.



కార్యక్రమంలో వైసిపి గ్రామ నాయకులు కత్తిక రాఘవ రావు, కత్తిక మల్లికార్జున రావు, గొడవర్తి శ్రీనివాసరావు, గుడిసె రాజు, వడ్డేశ్వరం లక్ష్మణ్, వడ్డేశ్వరం బాబురావు, ఎస్ కే మీరస, కపాకర్, వి రవి పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరువరానిది

ప్రజాశక్తి - మేడికొండూరు

అమరవీరుల త్యాగం మరువ రానిదని జడ్పిటిసి కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్ అన్నారు. మేడికొండూరు మండలం డోకిపర్రులో శనివారం నిర్వహించిన 'నా భూమి-నా దేశం' కార్యక్రమంలో వారు పాల్గొని, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె. సామ్రాజ్యం. ఎంపీటీసీ నోసిన రామ కోటమ్మ , ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఏపీవో కిరణ్మయ్, ఉడతా శ్రీని వాసరావు, నోసిన కోటి పంచాయతీ కార్యదర్శి బి. రమేష్ . కె. కోటేశ్వరరావు ,ఉడతా ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

గ్రంథాలయాల అభివృద్ధికి ఎస్ ఆర్ రంగనాథన్ చేసిన నూతన సంస్కరణల వలన భారతదేశ గ్రంథాలయ వ్యవస్థ ప్రపంచ గ్రంథాలయ శాస్త్రంలో నూతన అధ్యాయాన్ని లిఖించిందని ఎస్‌టియు గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. శనివారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ 131 జయంతి సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు. ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానికి గ్రంథాలయ అధికారిణి పి.సుభాషిని అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, నూకా బత్తిన వంశీ, గేరా మంజుల తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో స్త్రీ శక్తి పథకంలో శనివారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియో జకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, ఎం వైష్ణవి, టి జానకి దేవి, కే లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల బిఎల్ఓ సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా డోర్ టు డోర్ పరిశీలనకు సంబంధించి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న వెనిగండ్ల-2 వెల్ఫేర్ అ సిస్టెంట్ కె.వి.కృష్ణారెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తనకు కేటాయించిన బిఎల్ఓ విధులకు హాజరు కాకుండా, ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించటమే కాకుండా, ఔత్సాహిక ఓటర్లకు, సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించటం, సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినా ఓటర్ల జాబితా విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

డి.ఫార్మసీ ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలటెక్నిక్ కాలేజిలో డి.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవటానికి ఈనెల 10వ తేదీ నుండి వెబ్‌సైట్ అందుబాటులో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ ఎంపిసి, బైపిసిగానీ, ఓపెన్ ఇంటర్ ద్వార్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు తమ పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, కుల ధృవీకరణ పత్రం, ఎస్ఎస్‌సి, ఇంటర్ మార్కుల మెమోలతో సంప్రదించాలన్నారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థినులకు ప్రాంగణంలోనే వసతి గృహ సదుపాయం ఉందని, ఈకోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఫార్మసీలలో ఉపాధి అవకాశాలతోపాటు, స్వయం ఉపాధిగా మందుల షాపు నిర్వహించుకోవచ్చన్నారు. అలాగే డి.ఫార్మసీ పూర్తి అయిన తర్వాత ఈసెట్ ద్వారా బి.ఫార్మసీ ద్వితీయ సంవత్సరంలోకి నేరుగా ప్రవేశం లభిస్తుందని తెలియజేశారు. వివరాల కోసం ఫార్మసీ హెచ్ఒడి డాక్టర్ సి.నిర్మలాదేవి (9959324563, 9848038769) నంబర్లలో సంప్రదించాలన్నారు.

భాష్యం బ్లూమ్స్‌లో ఉత్సాహంగా పేరెంట్స్ ఫెట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రింగురోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్ ఫెట్ పేరుతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోర్క్ అండ్ మ్యాచ్‌స్టిక్స్, టీ కప్స్ అండ్ కాయిన్స్, సేఫ్టీ పిన్స్ అండ్ రబ్బర్ బ్యాండ్స్, పేపర్ బాల్ అండ్ కప్, మ్యాచ్‌స్టిక్స్ వంటి వినోద క్రీడా పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ చిన్ననాటి స్మృతులు గుర్తు తెచ్చుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. ఈ సందర్భంగా భాష్యం బ్లూమ్స్ జెడ్ఈఒ వరలక్ష్మి మాట్లాడుతూ ాటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు మధ్య మంచి సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. వినూత్న కార్యక్రమాల నిర్వహణలో భాష్యం ఎప్పుడూ ముందుటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతి ప్రదానం చేశారు.


వివిధ ఆటల్లో పాల్గొన్న తల్లిదండ్రులు



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు

సెయింట్ ఆన్స్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

యుజిసి ఆదేశాల మేరకు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ గురించి కళాశాల విద్యార్తినులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ అధ్యాపకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సే నో టు ర్యాగింగ్, జాయ్‌ఫుల్ కాలేజి లైఫ్ అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఫాతిమారాణి.పి మాట్లాడుతు విద్యార్థినులు ఒకరి పట్ల ఒకరు స్నేహభావంతో మెలగాలని, ఆదర్శప్రాయంగా ఉండాలని, మనతోటి వారిని అసభ్య దూషణ చేయకూడదని, విద్యలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ జె.ప్రమీలారాణి, జి.రాధిక, జి.బాలశౌరెడ్డి, పి.సంధ్య, కె.విద్యాధరి పాల్గొన్నారు.

కళ్లం ఇంజినీరింగ్ కాలేజి అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ వి.రాజీవ్ జట్సన్‌కు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. రాజీవ్ ' ఎ క్యారెక్టరిస్టిక్ సెంట్రిక్ డెసిషన్ మేకింగ్ సాఫ్ట్‌వేర్ ప్రాసెస్ మోడల్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి.రెడ్డి రాజీవ్‌ను అభినందించారు. రాజీవ్‌కు ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజి అధ్యాపకులు డాక్టర్ జి.సత్యనారాయణ ప్రసాద్ రీసెర్చ్ గైడ్‌గా వ్యవహరించారు.


రాజీవ్‌ను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

యువగళంతో టిడిపిలో జోష్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లాలో ముగిసి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది. గత రెండువారాలుగా లోకేష్ పల్నాడు జిల్లాలోని ఐదు నియోకవర్గాల్లో నిర్వహించిన పాదయాత్ర ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది. పల్నాడు జిల్లాలో పార్టీలో నెలకొన్న నిరుత్సాహాన్ని తొలగించేందుకు లోకేష్ పాదయాత్ర ఉపయోగపడింది. లోకేష్ క్షేత్రస్థాయిలో కార్యకర్తలను, నాయకులను కలుసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. లోకేష్ పాదయాత్రలో ప్రతి నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మొత్తంగా పార్టీలో నూతన ఉత్తేజం ఏర్పడింది. లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ముప్పరాజు పాలెం గ్రామంలోకి ఈనెల ఒకటో తేదీన ప్రవేశించింది. వినుకొండ, మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో పూర్తి చేసుకుని శనివారం రాత్రి తాడికొండ నియోజకవర్గం శిరిపురం గ్రామంలోకి ప్రవేశించింది. తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో పాదయాత్ర ముగించుకుని ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించనున్నారు. పాద యాత్ర జరిగిన ప్రాంతాల్లో వివిధగ్రామాల

వీక్షణం

ప్రజలు లోకేష్‌ను కలిసివారి సమస్యలను విన్నవించారు. చాలాగ్రామాల్లో ఇప్పటికీ కనీసవసతులు లేవని ప్రజలు ఆయనకు విన్నవించారు. ప్రధానంగా తాగు, సాగు నీటి సమస్యలు, రహదారులు, డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం, మురుగునీటితో ఇబ్బందులు, వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలు, పెరిగినపెట్టుబడులు, తగ్గిన రాబడి తదితర అంశాలను ప్రముఖంగా ప్రస్తావిం చారు. పంచాయతీ నిధులు ప్రభుత్వం తన ఖాతాలకు మళ్లించడంతో గ్రామాల్లో అభివద్ధి నిలిచి పోవడం తదితర అంశాలను ప్రస్తావిం చారు. వినుకొండ నియోజకవర్గం కొండ్ర ముంట్ల వద్ద పాదయాత్ర 2300 కిలో మీటర్ల మైలు రాయి చేరుకున్న సందర్భంగా దీర్ఘకాలి కంగా పెండింగ్‌లోఉన్న వరికపూడిశల ఎత్తిపో తల పథకం పూర్తి చేస్తామని శిలాఫలకం ఆవిష్కరి ంచారు. అలాగే పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరువద్ద పాదయాత్ర 2400 కిలో మీటర్లకు చేరుకున్న సందర్భంగా సాగు నీటి ఇబ్బందు లనుతొలగించేందుకు ఎత్తిపోతల పథకం చేపడతామని మరో శిలాఫలాకాన్ని ఆవిష్క రించారు. అలాగే ప్రతి నియోజక వర్గంలో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ తమపార్టీ అధికారంలోకిరాగానే ఈసమస్య లన్ని పరిష్కరిస్తామని లోకేష్ ప్రజలకు భరోసా ఇస్తూ ముందుకు నడుస్తున్నారు. అలాగే గతనాలుగు ఏళ్ల కాలంలో పల్నాడు జిల్లాలోని వైసిపి ఎమ్మెల్యేల అవినీతిఅక్రమాలపై ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అలాగే రాజధాని అమరావతి విచ్ఛిన్నం జరుగుతున్నా వైసిపి ఎమ్మెల్యేలు నోరుపెదపడం లేదని లోకేష్ ఎత్తిపొడిచారు. వైసిపి ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలపై టిడిపి నాయకులు ఎవ్వరూ ఇప్పటి వరకు సరైన రీతిలోఎండగట్టలేక పోయారని లోకేష్ వీటిని ప్రజల్లో బాగా తీసుకువెళ్లారని ఆపార్టీ కార్య కర్తల్లో చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో పల్నాడు జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో టిడిపి భారీ తేడాలతో ఓటమి పాలయింది. ఈపరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి లోకేష్ తీవ్ర ప్రయత్నం చేశారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఉన్న అసమ్మతి రాజకీయాలకు చెక్‌పెడుతూ ప్రస్తుతానికి ఇన్‌ఛార్జిలుగా ఉన్న వారిని తగినతోడ్పాటు ఇచ్చి ఇచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయినా అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎన్నికల నాటికి సామాజిక, రాజకీయ పరిణామాల బట్టి ఒకటి రెండు చోట్ల మార్పులు ఉండే అవకాశం లేకపోలేదని పార్టీ సీనియర్ నాయకుడొకరు వ్యాఖ్యానించారు.

ఎవిడి శర్మ



నరసరావుపేటలో నిరసన ర్యాలీ



గుంటూరులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి

- ఫ్యాప్టో 12 గంటల దీక్షా శిబిరంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రజాస్వామ్యంలో ఏకపక్ష ధోరణి సరికాదని, విద్యారంగంలో ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో పడిందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల సమస్యలపై 12 గంటల దీక్ష నిర్వహించారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ యం.కళాధర్ అధ్యక్షతన జరిగిన దీక్షా శిబిరంలో కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై మానసికదాడి ఆపాలని, పాత పెన్షన్ అమలు చేయాలని, బదిలీ, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలని అన్నారు. దీక్షా శిబిరాన్ని ఎపి జెఎసి జిల్లా చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉద్యోగుల పోరాటాలకు ఉపాధ్యాయ ఉద్యమం దిక్సూచిలాంటిదని, చట్టబద్ధమైన పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని కోరారు. కమిటీలతో కాలయాపన ఆపాలన్నారు. ఫ్యాప్టో మాజీ చైర్మన్ జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం తప్ప మరేవిధమైన పెన్షన్ విధానం అంగీకరించేది లేదన్నారు. ఉపాధ్యాయ ప్రగతి సంపాదకులు ఎ.వి.రామారావు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా హక్కులు సాధించగలమని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు బద్రుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ నియంతృత్వ విధానాలు తిప్పికొట్టాలంటే ఉపాధ్యాయులతోపాటు పోరాట చైతన్యం మరింత పెరగాలి అన్నారు. కార్యక్రమంలో ఎపిసిపిఎస్ఈఎ, సిఐటియు, పెన్షన్ అసోసియేషన్, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపాయి. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు డి.పెదబాబు, కె.బసవలింగారావు, వేళాంగిణిరాజు, బి.ఆదిలక్ష్మి, ఫైజుల్లా, ఖలీదు, సుబ్బారెడ్డి, మేకల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా :ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫ్యాప్టో పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 12 గంటల సామూహిక నిరసన కార్యక్రమం ధర్నా చౌక్ వద్ద చేపట్టారు. ఫ్యాప్టో పల్నాడు జిల్లా చైర్మన్ బి సంపత్ కుమార్ అధ్యక్షతన ధర్నాలో నాయకులు ప్రసంగించారు.పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ వి. అశోక్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులకు వ్యతిరేక విధానాల అమలు చేస్తూ కార్పొరేట్ వ్యవస్థ లను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ 117 జీవో రద్దు చేయాలని ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడాలని అన్నారు. ఫ్యాప్టో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పల్నాడు జిల్లా కార్యదర్శి విజయ సారథి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని ,హెచ్. ఎం.ఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓపిఎస్ సాధించేవరకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు కరిముల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, జనవిజ్ఞాన వేదిక నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించకుంటే ఆందోళన :యుటిఎఫ్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాల్సిందేనని సిపిఎస్ కు బదులు జిపిఎస్ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి ప్రేమ్ కుమార్ అన్నారు. ఫ్యాప్టో ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక యుటిఎఫ్ పల్నాడు కార్యాలయం వద్ద ఫ్యాప్టో జెండాను ఎగరవేసిన అనంతరం యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ కు బదులుగా జిపిఎస్ విధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులను ఆవేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనే అమలు కాకపోవడం అత్యంత బాధాకరమన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ అంశంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన పలు హామీలను నమ్మి జగన్మోహన్ రెడ్డి అధికారంలో రావడానికి ఉద్యోగ ఉపాధ్యాయ సహరించిన విషయం మర్చిపోకూడదన్నారు.సిపిఎస్ రద్దు పై నాలుగున్నర ఏళ్ళు కాలయాపన చేసి ఇప్పుడు కంటి తుడుపుగా జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామనడం ఉద్యోగ ఉపాధ్యాయులను మరోసారి వంచించడ మే అన్నారు. పాత పెన్షన్ విధానానికి గ్యారెంటీ పెన్షన్ విదానానికి ప్రత్యామ్నాయమే అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కట్టుబడి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్ లాంటి విధానాలను ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించే ప్రశ్న లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మంత్రివర్గ నిర్ణయాల పున:సమీక్షించాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధాన పునరుద్ధరించాలని, లేనిచో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమాలలో యుటిఎఫ్ నాయకులు బాగేశ్వరి దేవి, ఎన్ సుందరరావు, ఎం. మోహన్ రావు,జె.వ్యాల్యానాయక్ అధిక సంఖ్యలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.